# బలగం TV
BALAGAM

నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 30 ఆగస్టు 2024 | www.balagamtv.com | పేజీలు 4


## అంబానీని దాటేసిన అదానీ



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

అదానీ గ్రూపు సంస్థల అధినేత గౌతమ్ అదానీ సంపద రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముకేశ్ అంబానీని దాటేసింది. 'హురున్ ఇండియా -2024' సంపన్నుల జాబితాలో గౌతమ్ అదానీ అగ్రస్థానంలో నిలిచారు. మొత్తం రూ.11.6 లక్షల కోట్లతో తొలి స్థానంలో నిలిచారు. 2020 సంపన్నుల జాబితాలో గౌతమ్ అదానీ నాలుగవ స్థానంలో నిలిచారు. అయితే గత ఏడాది కాలంలో అదానీ సంపద విలువ ఏకంగా 95 శాతం పెరిగింది. దీంతో ఆయన అగ్రస్థానంలో నిలిచారు.

హిండెన్‌బర్గ్ రిపోర్ట్ నేపథ్యంలో గౌతమ్ అదానీ సంపద విలువ భారీగా క్షీణించిన విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత క్రమంగా ఆస్తి వృద్ధి చెందింది. గత సంవత్సరంతో పోలిస్తే 95 శాతం మేర సంపద వృద్ధి చెందింది. భారత్‌లో టాప్ -10 సంపన్నులలో అత్యధిక ఆస్తి విలువ పెరుగుదల ఇదేనని హురున్ రిచ్ లిస్ట్

మిగితా 2వ పేజీలో

# హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా గణేష్ ఉత్సవాలు

## అనుమతులు తీసుకున్న మండపాలకు ఉచిత విద్యుత్

- అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో ముందుకు సాగాలి
- గణేష్ ఉత్సవ సమితి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సుప్రీంకోర్టు నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలి



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నగరం తొలి నుంచి మత సామరస్యానికి, ప్రశాంతతకు పేరు పొందిందని, ఆ ఇమేజ్‌ను మరింత పెంచేలా గణేష్ ఉత్సవాల నిర్వహణ ఉండాలని, ఇందుకోసం ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

మండపాల ఏర్పాటు, తొమ్మిది రోజుల ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనానికి సంబంధించి మండప నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లోనో అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వం తరఫున పోలీసు, జీహెచ్‌ఎంసీ, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖతో పాటు ఇతర ముఖ్య శాఖల అధికారులు సైతం మండప నిర్వాహకులతో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. నిమజ్జన మహోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వొద్దని సీఎం హెచ్చరించారు.

గణపతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి గ్రేటర్ పరిధిలోని నలుగురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోవాలని ముఖ్యమంత్రి పోలీసులకు చెప్పారు. సెప్టెంబరు 16న మిలాద్ ఉన్ నబి, 17న తెలంగాణలో వివిధ రాజకీయ పార్టీలు పలు కార్యక్రమాలు చేపడతాయని, అందువలన అన్ని కార్యక్రమాలకు సక్రమమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, ఎక్కడా ఎటువంటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని పోలీసులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ముందుగా మండప నిర్వాహకులు ఉచిత విద్యుత్ సరఫరాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా విద్యుత్ వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, జవాబుదారీతనం కోసమే అనుమతి చేసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. మండపాల్లో డీజే సౌండ్లు వంటి అంశాల్లో సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ముందుకు వెళతామని

మిగితా 2వ పేజీలో

### హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైడ్రా పేరు చెప్పి భయపెట్టి.. బెదిరించి కొందరు కిందిస్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని , వారి భరతం పట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.. కూల్చకుండా, కూలుస్తామని భయపెడుతూ కొందరు భారీగా వసూళ్లు చేస్తున్నారని తనకు అనేక ఫిర్యాదు అందాయని పేర్కొన్నారు.. గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు మూడేండ్ల కిందటి ఫిర్యాదులను అడ్డంగా పెట్టుకొని కొన్ని చోట్ల రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరు ఇటువంటి వసూళ్లకు పాల్పడినా తాట తీసుడే అన్ని హెచ్చరించారు కాగా, ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై ఫోకస్ పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు..

## సెప్టెంబరు 19న మిలాద్-ఉన్-నబీ ప్రదర్శనలు

- అంగీకరించిన మిలాద్ కమిటీ ప్రతినిధులు

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

మిలాద్-ఉన్-నబీ ప్రదర్శనలను సెప్టెంబరు 19 వ తేదీన నిర్వహించుకునేందుకు మిలాద్ కమిటీ ప్రతినిధులు అంగీకరించారు. మిలాద్-ఉన్-నబీ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅధ్యక్షతన బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సెప్టెంబరు 7 నుంచి గణేష్ నవరాత్రి ఉత్సవాలు, 17న నిమజ్జనం ఉన్న విషయం చర్చకు వచ్చిన సందర్భంలో మిలాద్-ఉన్-నబీ ప్రదర్శనలను వాయిదా వేసుకోవాలని కోరారు.ముఖ్యమంత్రి సూచనల మేరకు సమీక్ష అనంతరం ఈ అంశంపై మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ , ఎంఐఎం శాసనసభా పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ, మిలాద్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 16 న మిలాద్-ఉన్-నబీ వేడుకలు నిర్వహించి, ప్రదర్శనలను మాత్రం వాయిదా వేసుకోవడానికి ఈ సందర్భంగా మిలాద్ కమిటీ అంగీకరించింది.



## కేసీఆర్‌ను కలిసిన కవిత

- కవితను చూడగానే భావోద్వేగానికి లోనైన కేసీఆర్
- తండ్రి పాదాలకు నమస్కరించిన కవిత

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ వచ్చిన తరువాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ని గురువారం కలిశారు. హైదరాబాద్ నుంచి ఉదయాన్నే బయల్దేరిన ఆమె సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో ఉన్న ఫాంహౌజ్‌కి చేరుకున్నారు. ఆమె వెంట భర్త అనిల్, కుమారుడు కూడా ఉన్నారు.ఆమెకు కేసీఆర్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. కవితకు బెయిల్ రావడంపై కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. తన బిడ్డ కవితను చూడగానే తండ్రి కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆమెను హత్తుకున్నారు. అనంతరం ఆమె కేసీఆర్ పాదాలకు నమస్కరించారు.

అంతకుముందు కవితకు దిష్టి తీసి స్వాగతం పలికారు.చాలాకాలం తర్వాత ఉత్సాహంతో అధినేత కేసీఆర్ ఉన్నారు. తమ అధినేత సంతోషంలో పార్టీ నాయకులు, సిబ్బంది భాగస్వామ్యం అయ్యారు.



## డెంగ్యూ కట్టడికి చర్యలు తీసుకోండి

- డీఎంహెచ్‌ఓలకు మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశం

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కట్టడిపై తీసుకుంటున్న చర్యలపై క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదిక సమర్పించాలని హెచ్‌ఓడీలు, డీఎంహెచ్‌ఓలను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ వ్యాధుల కట్టడికి తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఎలిసా టెస్ట్ బదులు రాపిడ్ టెస్ట్ ద్వారా డెంగ్యూ వ్యాధిని నిర్ధారించి ప్రజలను ఆందోళనలకు గురిచేసే ఆసుపత్రులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

డెంగ్యూ వ్యాధిపై జరుగుతున్న అసత్యపు ప్రచారం పై నిఘా పెట్టాలని మంత్రి ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కట్టడిలో భాగంగా ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి బాధితుల రక్త నమూనాలను సేకరించి వారికి మెరుగైన వైద్యాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు అయ్యే హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలను చేపట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి నీటి నిల్వ కుంటలలో, చెరువులలో ఆయిల్ బాల్స్ లను వెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధులను కట్టడి చేయడానికి తీసుకుంటున్న చర్యలపై ప్రతి రోజూ సాయంత్రం ఆరు గంటల్లోపు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ పై ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నిర్ధారణకు అన్ని రకాల టెస్టులు, రక్త పరీక్షలు, అవసరమైన మందులు, సిబ్బంది, డాక్టర్లు అందుబాటులో ఉన్నారని మంత్రి దామోదర్ రాజ నర్సింహా చెప్పారు. సీజనల్ వ్యాధుల కట్టడిలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య శాఖ అధికారులను హెచ్చరించారు.

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలతోపాటు నర్సింగ్ కాలేజీలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అవసరమైన అధునాతన ఎక్విప్మెంట్ సమకూర్చాలని తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ వాసుదేవరావును మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. రాష్ట్రంలో జీవన్ దాన్ కార్యక్రమాన్ని ప్రోత్సహించేలా అవగాహన చర్యలు చేపట్టాలని

మిగితా 2వ పేజీలో

## రైతులను అవమానిస్తున్న రేవంత్ సర్కార్


- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో రైతులను రేవంత్ సర్కార్ అవమానిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ రైతును రాజును చేస్తే.. మీరు అనుమానిస్తూ వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇచ్చేది పక్కన బెట్టి వాపస్ దృష్టి సారించారని విమర్శించారు. ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు పెడుతున్నారన్నారు. సెల్ఫీ దిగి నేను రైతునని రైతు

మిగితా 2వ పేజీలో

## త్వరలో భారత్ జోడో యాత్ర



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

త్వరలో భారత్ జోడో యాత్ర చేపట్టనున్నట్టు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం ప్రకటించారు. ఈ ఏడాది ప్రారంభంలో మణిపూర్ నుంచి ముంబై వరకు చేప్టిన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా తాను బస చేసిన శిబిరాల వద్ద నిర్వహించిన మార్షల్ ఆర్ట్ శిక్షణకు సంబంధించిన వీడియోను ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా తాము వేలాది కిలోమీటర్లు పర్యటించిన సమయంలో రోజూ సాయంత్రం తమ బస వద్ద జియు-జిట్సు ప్రాక్టీసు చేసేవారమని రాహుల్ ఆ పోస్టులో తెలిపారు. శారీరకంగా ఫిట్‌గా ఉండేందు కోసం తాము మామూలుగా మొదలుపెట్టిన ఈ ప్రాక్టీసు సహ యాత్రీలతోపాటు ఆయా పట్టణాలకు చెందిన యువ మార్షల్ ఆర్ట్ విద్యార్థులను కూడా జత కలిపిందని, యువత హింసామార్గాన్ని ఎంచుకోకుండా సహోదరభావంతో మెలగాలన్నదే తమ లక్ష్మని ఆయన పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తాను ఈ వీడియోను షేర్ చేయడానికి కారణం ప్రజలలో స్ఫూర్తిని రగిలించడానికేనని ఆయన తెలిపారు. త్వరలో భారత్ జోడో యాత్ర వస్తుందంటూ ఆయన వెల్లడించారు. 2022 సెప్టెంబర్‌లో కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు భారత్ జోడో యాత్రను ప్రారంభించి 2023 జనవరిలో ముగించారు. ఈ ఏడాది జనవరి 14న భారత్ జోడో న్యాయ యాత్ర నిర్వహించారు.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు హైడ్రాకు పూర్తి స్థాయిలో బాధ్యతలు



- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- జిల్లా కలెక్టర్లతో సమీక్ష

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నగర పరిధిలో చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హై-కోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రా కు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు తెలిపారు.ఈ సమావేశానికి ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్‌ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్‌ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనివల్ల ఒకరకమైన కన్ఫ్యూజన్ ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ ఆక్ట్, ల్యాండ్ గ్రాబింగ్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే

మిగితా 2వ పేజీలో

## సీఎం సోదరుడి ఇంటికి నోటీసులు



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటికి అధికారులు నోటీసులు అంటించారు. మాదాపూర్‌లోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఆయన నివాసముంటున్నారు. ఆ ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నోటీసులు అంటించారు. మరో వైపు దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని నోటీసుల్లో హైడ్రా అధికారులు పేర్కొన్నారు.

అయితే దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్ నోటీసులపై తిరుపతిరెడ్డి స్పందించారు. "అమర్ సొసైటీలో ఇంటిని కొనుగోలు చేశా. నాకు ఇల్లు అమ్మిన యజమాని అన్ని అనుమతులతోనే ఇంటిని నిర్మించారు. కొనుగోలు చేసేటప్పుడు బఫర్ జోన్‌లో ఉందని చెప్పలేదు. నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉందని ఇప్పుడు నోటీసులు వచ్చాయి. నిబంధనల ప్రకారం లేకుంటే కూల్చేయవచ్చు. సమయం ఇస్తే ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోతా. బీఆర్ఎస్ నేతలు నన్ను లక్ష్యంగా చేసుకొని అమర్ సొసైటీ వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. నన్ను లక్ష్యంగా చేసుకోకపోతే మిగతా వాళ్లు ఇబ్బంది పడేవాళ్లు కాదు" అని తిరుపతిరెడ్డి అన్నారు.

## ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర..

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరుమీద భూములు కొంటున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. మోదీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారన్నారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే బాధ్యతను ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చారన్నారు.

సీఎం స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరమని హరీశ్‌రావు అన్నారు. వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయని.. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచిందని.. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం.. కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా..? అంటూ నిలదీశారు. కవితకు బెయిల్ రావడాన్ని కేశవరావు స్వాగతించారన్నారు.

బుద్ధ భవన్, జీహెచ్‌ఎంసీ కార్యాలయం నాలాపై ఉన్నాయని.. మొదట వాటిని కూల్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తమ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి భవనాలు ఎలా కూలగొడుతారని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, హొటల్స్, క్లబ్స్ దేని కింద

మిగితా 2వ పేజీలో

## డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థను బలోపేతం చేస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో విపత్తులు సంభవించినప్పుడు వాటిని తట్టుకుని ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తగ్గించడానికి, ఆకస్మికంగా ఎదురయ్యే పరిస్థితులను సైతం ఎదుర్కొనేలా విపత్తుల నిర్వహణ వ్యవస్థను (డిజాస్టర్ మేనేజ్మెంట్) బలోపేతం చేస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరద కార్యాచరణ ప్రణాళికపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఎస్ హరీష్, జాయింట్ సెక్రెటరీ, రెవెన్యూ (విపత్తు నిర్వహణ), హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత తొలిసారిగా వరదలపై యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నామని తెలిపారు. వరదలతో సంబంధం ఉన్న ప్రతి విభాగం రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో వరదలపై కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతాలలో వరద ముప్పును తగ్గించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు.



రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ తరపున ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. వరదలు, కాలువలు, చిన్న డ్రైనేజీలనుంచి మొదలుకుని, హైరైజ్ భవనాల వరకు ఏ పరిస్థితి ఎదురైనా దానిని అధిగమించడానికి వీలుగా అధునాతన పరికరాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.అన్నీ విభాగాలు వరద ముప్పును ఎదుర్కోవడానికి కావలసిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని రావాలని త్వరలో దీనిపై మరోసారి సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. హైడ్రా పరిధిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు.

గతంలో 30 బృందాలు ఉండగా దాన్ని 70 కి పెంచామని అలాగే సిబ్బంది సంఖ్యను 1800 నుండి 3500 వరకు పెంచడం జరిగిందని

మిగితా 2వ పేజీలో



## సీఎం వ్యాఖ్యలను తప్పుపట్టిన సుప్రీంకోర్టు

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ఎమ్మెల్సీ కవితకు బెయిల్ విషయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సుప్రీంకోర్టు గురువారం తప్పుపట్టింది. ఈ నేపథ్యంలో ఆయనను తీవ్రంగా మందలించింది. 2015 ఓటుకు నోటు కేసు విచారణ బదలాయింపు పిటిషన్ నేపథ్యంలో న్యాయమూర్తులు బిఆర్ గవాయ్, పికె మిశ్రా, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం స్పందించింది. మాజీ సిఎం కెసిఆర్ పార్టీకి, కేంద్రంలోని అధికార బిజెపికి మధ్య కుదిరిన చీకటి ఒప్పందం (డీల్) క్రమంలోనే కవితకు బెయిల్ వచ్చిందని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు ఈ విధంగా మాట్లాడటం పద్ధతి కాదు, న్యాయస్థానం తీర్పును తప్పుపడుతారా? అని త్రిసభ్య ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఆయన మాటలు న్యాయవ్యవస్థ పట్ల ప్రజలలో తప్పుడు భావనలకు దారితీస్తాయని పేర్కొంది. "ఆయన చెప్పింది, పత్రికలలో వచ్చింది. దీనిని చదివారా? లేకపోతే చదవండి, బాధ్యతాయుత ముఖ్యమంత్రి ఏ విధమైన ప్రకటన చేశారనేది తెలుస్తుంది. ఇటువంటి మాటలతో ప్రజలలో తప్పుడు అభిప్రాయం కలుగుతుంది. సిఎం అయి ఉండి ఈ విధంగా మాట్లాడటం , ప్రకటన వెలువరించడం ఈ స్థానానికి సముచితమా? రాజ్యాంగ నిర్వాహకులు ఈ విధంగా మాట్లాడటం ఏమిటీ" అని ధర్మాసనం పేర్కొంది. రాజకీయ శత్రుత్వాల మధ్యలోకి కోర్టులను లాగడం ఎందుకు? తాము రాజకీయ పార్టీలతో సంప్రదించి అ, రాజకీయ కోణాలలో ఉత్తర్వులు వెలువరిస్తామా? రాజకీయ నాయకులు కానీ ఇతరులు కానీ తమ తీర్పులు, ఉత్తర్వులను విమర్శిస్తే పట్టించుకునేది లేదు. తమ అంతరాత్మ ప్రబోధం, బాధ్యతల దశలో చేసిన ప్రమాణానికి అనుగుణంగా విధులు నిర్వరిస్తామని బిఆర్ గవాయ్ సారధ్యపు ధర్మాసనం తెలిపింది.

సిఎం రేవంత్ రెడ్డి తరపున కేసుకు సంబంధించి సీనియర్ లాయర్ ముఖుల్ రొహత్గీ , సిద్ధార్థ్ లూథ్రాలు హాజరయిన దశలో ధర్మాసనం సిఎం వ్యాఖ్యలను ప్రత్యేకంగా ప్రస్తావించింది. దీనిపై వారు వివరణ ఇస్తూ ఇకపై ఇటువంటివి జరగవని న్యాయవాదులు తెలిపారు. వ్యవస్థల పట్ల తమకు సరైన గౌరవం ఉంది. వ్యవస్థల మధ్య పరస్పర గౌరవం ఉండటం విద్యుక్త, ప్రాథమిక ధర్మం , విధి అని తాము భావిస్తున్నామని సముచిత సరైన దూరం అత్యవసరం అని కూడా ధర్మాసనం పేర్కొంది. శాసనపరమైన వ్యవహారాలలో న్యాయస్థానం జోక్యం చేసుకోదు. ఈ విధంగా లెజిస్లేచర్ జుడిషియరీ మధ్య సరైన పద్ధతి ఉండాలని ఆశిస్తామని బెంచ్ స్పష్టం చేసింది. దీనిని తాము లెజిస్లేచర్ నుంచి కూడా ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. రాజకీయాలను పరిగణనలోకి తీసుకుని రూలింగ్‌లు వెలువరిస్తామా? ఏమనుకుంటున్నారు? అని ధర్మాసనం నిలదీసింది. క్యాష్ ఫర్ ఓటు స్కామ్ కేసులో సిఎం రేవంత్ రెడ్డి నిందితుడుగా ఉన్నారు.

## అంబానీని దాటేసిన అదానీ

(మొదటి పేజీ తరువాయి)

రిపోర్ట్ పేర్కొంది.అదానీ గ్రూపునకు చెందిన అన్ని కంపెనీల షేర్ల విలువ గతేడాది గణనీయంగా పెరిగింది. ఉదాహరణగా అదానీ పోర్ట్స్ స్టాక్‌ను తీసుకుంటే ఈ స్టాక్ ఏకంగా 98 శాతం మేర వృద్ధి చెందింది. అదానీ ఎనర్జీ, అదానీ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పవర్ షేర్లు కూడా గణనీయంగా పెరిగాయి. అంతేకాదు అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అంబుజా సిమెంట్స్ వంటి కీలక స్టాక్‌ల అంచనాలు ఈ ఏడాది సానుకూలంగా ఉన్నాయని హురున్ ఇండియా రిపోర్ట్ పేర్కొంది.

కాగా మొత్తం రూ.10.14 లక్షల కోట్ల సంపదతో ముకేశ్ అంబానీ ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. జులై 31, 2024 నాటికి ఉన్న సంపదను పరిగణనలోకి తీసుకున్నట్టు కంపెనీ వివరించింది. ఇక దేశంలో బిలియనీర్ల సంఖ్య రికార్డు స్థాయిలో 334కు చేరుకుందని రిపోర్ట్ పేర్కొంది.

**2024లో సంపన్న భారతీయ లిస్ట్ ఇదే..**

1. గౌతమ్ అదానీ, ఫ్యామిలీ – రూ.1,161,800 కోట్లు
2. ముకేశ్ అంబానీ, ఫ్యామిలీ – రూ.1,014,700 కోట్లు
3. శివ్ నడార్, ఫ్యామిలీ (హెచ్‌సీఎల్) – రూ.314,000 కోట్లు
4. పూనావాలా ఫ్యామిలీ(సీరం ఇన్‌స్టిట్యూట్) – రూ.289,800 కోట్లు
5. దిలీప్ షంఘ్వీ (సన్ ఫార్మా) – రూ.249,900 కోట్లు.



## హైడ్రాకు రూ.25 లక్షల ఎంపీ నిధులు..

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రాకు మద్ధతుగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నిధులు అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ. 25 లక్షలు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలోని చెరువులను కాపాడేందుకే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లోని చెరువులన్నీ కబ్జాకు గురయ్యాయన్నారు. కనీసం ఒక్క చెరువును కూడా కాపాడలేకపోయారని విమర్శించారు. అక్రమ కట్టడాలు చేపట్టిన వారు ఎవరైనా హైడ్రా వదిలిపెట్టదని ఎంపీ వ్యాఖ్యానించారు. డ్రగ్స్ నివారణ విషయంలో కూడా సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. హైడ్రాను ఇతర జిల్లాలలో కూడా అమలు చేయాలనే వినతులు ప్రభుత్వానికి అందుతున్నాయని.. జిల్లాలకు హైడ్రా విస్తరించాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. హైడ్రాకు పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు.

## అధికారులపై కేసులు నమోదుకు హైడ్రా నిర్ణయం

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులకు సిద్ధమైంది. ఈ మేరకు ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫారసు చేసింది. హెచ్ఎండీఏలో అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారుల జాబితాను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.పర్యవేక్షణ అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాలు నిబంధనల మేరకు జరుగుతున్నాయా? లేదా? అన్నది తనిఖీ చేయాల్సి ఉంటుంది.

అనుమతులు జారీచేసే ముందు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. అలాచేస్తే సర్వే నంబరు సరైనదా? కాదా? గుర్తించడం అధికారులకు పెద్ద కష్టమైన పనేమీ కాదు. ఈ మేరకు అక్రమ నిర్మాణాలకు సంబంధించి.. ఆయా ప్రాంతాల్లో పనిచేసిన అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహించడంలో నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ప్రతి జిల్లాల్లో హైడ్రాను అమలు చేస్తాం



**● మంత్రి పొన్నం ప్రభాకర్**

**బలగం టీవీ, కరీంనగర్**

కరీంనగర్‌లోని స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, స్పోర్ట్స్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధ్యాన్ చంద జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్‌లోని స్పోర్ట్స్ పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

కరీంనగర్ క్రీడా పాఠశాలకు ప్రభుత్వం నుంచి 25 లక్షల రూపాలను మంజూరు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్‌టీఎల్ కింద చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన కట్టడాలపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో హైడ్రాను ప్రతి జిల్లాలో అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఎంత వారినైనా ఉపేక్షించకుండా ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

## రైతులను అవమానిస్తున్న రేవంత్ సర్కార్



(మొదటి పేజీ తరువాయి)

నిరూపించుకోవాలా అని ప్రశ్నించారు. ఆడలేక మద్దెలు అడ్డు అన్నట్టు రుణమాఫీ చెయ్యలేక రేవంత్ సర్కార్ నయా డ్రామా షురూ చేసిందన్నారు. మొన్న ఖమ్మంలో పింఛన్ వాపస్.. ఇప్పుడు రైతు రుణమాఫీలో వాపస్ ఆప్షన్ అంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికే మాఫీపై మంత్రులు, ముఖ్యమంత్రి జూటా మాటలు అసత్య ప్రచారాలు. ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు.. సెల్ఫీ దిగి నేను రైతును అని రైతు నిరూపించుకోవాలా?. ఆడలేక మద్దెలు అడ్డు అన్నట్టు రుణమాఫీ చెయ్యలేక రేవంత్ సర్కార్ నయా డ్రామా షురూ. వద్దురా నాయన కాంగ్రెస్ పాలన' అంటూ ట్వీట్ చేశారు.

## ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని ప్రశ్నించారు. మీర్‌ఆలం, ఉప్పల్, రామంతాపూర్ చెరువులో పెద్దపెద్ద టవర్లు ఉన్నాయని.. అవన్నీ పట్టాభూములు.. వారికి పరిహారం ఇవ్వాలన్నారు. మంత్రి పొంగులేటి నివాసం నుంచి డ్రైనేజీ నీళ్లు ఎక్కడికి పోతున్నాయని.. ముఖ్యమంత్రి పరోక్షంగా తనమంత్రిని తిడుతున్నారా? అంటూ చురకలం టించారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేయడం మంచిదికా దన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైడ్రా పరిధిలోని ఆక్రమణలు కూల్చివేయాలన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాలపై ఉన్న ఆస్తులను కూల్చివేయాలన్నారు. కాళేశ్వరం మరమ్మతుల విషయంలో నాకే అవకాశం ఇస్తామన్నారని.. నేను సిద్ధపడితే రేవంత్‌రెడ్డి తోక ముడిచారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి భూమిపూజ చేస్తే మంత్రులు కూడా లేరన్నారు.

## ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు హైడ్రాకు పూర్తి స్థాయిలో బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి)

అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణ లను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు.

హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయాడా నికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు.ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లు పాల్గొన్నారు.

అలాగే ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, ప్రభుత్వ కాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణలను హైడ్రా పరిధిలోకి తేనున్నట్లు చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుంచి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయాడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పాల్గొన్నారు.

## పేదల జోలికొస్తే సహించేది లేదు




**● ఎంపీ ఈటల రాజేందర్**

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

అక్రమ కట్టడాల పేరుతో పేదలకు ఇచ్చిన నోటీసులను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఈటల పేదల ఇళ్ల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అక్రమాలు చేసి నిర్మించిన బడా బాబుల నివాసాలు, నిర్మాణాలు కూల్చి వేస్తే ఫర్వాలేదని అదే పేదలు తమ కష్టార్జితంతో చేపట్టిన నిర్మాణాలను అక్రమ కట్టడాల పేరుతో తొలగిస్తే ఊరుకునేది లేదని అన్నారు. చెరువుల్లో పట్టా భూములు ఉంటే పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించాలని డిమాండ్ చేశారు. అంతేగానీ చెరువుల్లో నిర్మాణాలు ఉన్నాయని కూలగొట్టడం మంచిదికాదని హితవు పలికారు. అలాగే పేదలకు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే సీఎం రేవంత్ సంగతి చూస్తామని ఎంపీ ఈటల ఘాటుగా వ్యాఖ్యానించారు. మీకు తెలిసిందల్లా ఒక ఎన్ కన్వెన్షన్ కూల్చివేత మాత్రమే.

కానీ హస్మత్‌పేట్, అల్వాల్, సరూర్ నగర్, సఫిల్‌గూడ చెరువుల సమీపంలో వందలాది పేద కుటుంబాల కన్నీళ్ల బాధ ఎవరికీ తెలియడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హస్మత్‌పేట్ చెరువు వద్ద 125 కుటుంబాలు, అల్వాల్ చెరువు వద్ద 120 కుటుంబాలు 1985లో పొట్ట చేత పట్టుకొని వచ్చి ఇక్కడ 60 లేదా 40 గజాల భూమిని కొనుక్కున్నారన్నారు. ఈ కుటుంబాల వారు ధనవంతులు కాదని, కడు పేదవారు అన్నారు. గతంలోనూ సీఎంలు చెరువుల అభివృద్ధి కోసం పని చేశారని చెబుతూ రేవంత్ రెడ్డి మాత్రం ఈరోజే రాష్ట్రం ఏర్పడినట్లు వారే చెరువులను కాపాడుతున్నట్లుగా చేస్తుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. నోటీసులు రావడంతో ఇప్పుడు ఆ పేద కుటుంబాలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. వారు కార్పొరేటర్, ఎమ్మెల్యే, ఎంపీల వద్దకు పరుగులు పెడుతున్నారన్నారు. ఇది పార్టీలకు సంబంధించిన పంచాయతీ కాదని, పేదవాళ్ల పంచాయతీ అన్నారు. హైడ్రా పేరుతో మీరు ఏం చేస్తున్నారో తనకు తెలియదని, కానీ ఇదో డ్రామా అని ముందే చెప్పానని అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు, గుడిసెలు కూల్చివేస్తే ఖబడ్దార్ అని గతంలోనే హెచ్చరించానని గుర్తు

## సెప్టెంబర్ 2 వరకు పాస్‌పోర్టు సేవలకు అంతరాయం




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

దేశ వ్యాప్తంగా గురువారం సాయంత్రం నుంచి సెప్టెంబర్ 2 వరకు పాస్‌పోర్టు సేవలకు అంతరాయం ఏర్పడింది. నిర్వహణ, సాంకేతిక కారణాలతో పాస్‌పోర్టు సేవలు నిలిచిపోతాయని అంతకుముందు ఆర్‌పీవో స్నేహజ తెలిపారు. శుక్రవారం అపాయింట్‌మెంట్లను రీషెడ్యూల్ చేసినట్లు ఆమె వెల్లడించారు. దరఖాస్తుదారులకు నేరుగా సంక్షిప్త సమాచారం పంపామని వెల్లడించారు. సెప్టెంబర్ 2 నుంచి యథావిధిగా సేవలు అందుబాటులోకి వస్తాయని ఆర్‌పీవో పేర్కొన్నారు.

## 83మంది డిప్యూటీ తహసీల్దార్‌లకు పదోన్నతి

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో 83 మంది డిప్యూటీ తహశీల్దార్లకు తహసీల్దార్లుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సీఎం, రెవెన్యూ మంత్రి, సీసీఎల్‌ఏకు టీజీటీఏ ధన్యవాదాలు తెలిపింది.తెలంగాణ ఉద్యోగుల చైర్మన్ లచ్చి రెడ్డి, టీజీటీఏ కృషి ఫలితంగానే డీటీలకు తహశీల్దార్లుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించిందని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. గతంలోనూ పదోన్నతులను ఇప్పించిన చరిత్ర టీజీటీఏకే ఉందన్నారు.ఈ మేరకు తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ పాక, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్ చౌహాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ, సీఎం రేవంత్, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్‌కి, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురు చూసే డీటీలకు తహశీల్దార్లుగా అవకాశం కల్పించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.



## హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా గణేష్ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి తెలిపారు. సాధ్యమైనంత వరకు మట్టిగణపతులు, పర్యావరణ హిత (ఎకో ఫ్రెండ్లీ) విగ్రహాలు ప్రతిష్టించాలని సూచించారు.ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, దామోదర రాజనరసింహ గారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, సీతక్క గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ గార్లు, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, మేయర్ గద్వాల విజయలక్ష్మి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థను బలోపేతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. దీనిపై మంత్రిగారు స్పందిస్తూ డిజాస్టర్ మేనేజ్మెంట్ కు సంబంధించి హైడ్రాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హైడ్రాకు కావలిసిన అధునాతన పరికరాలు అందిస్తామని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను పంపించాలని హైడ్రా కమిషనర్ కి సూచించారు.

## డెంగ్యూ కట్టడికి చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ వాసుదేవ రావ్ , రాష్ట్ర ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ కుమార్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్‌లో వరద బీభత్సం..

**● కొట్టుకొస్తున్న మొసళ్లు**




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

గుజరాత్ వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ వర్షాలకు రాష్ట్రంలోని నదులు, డ్యాములు నిండుకుండను తలపిస్తున్నాయి. పలు నదులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తూ ఆ నీరంతా పరివాహక ప్రాంతాల్లోకి పోటెత్తుతోంది. దీంతో నదుల్లోని సరీసృపాలు గ్రామాల్లోకి కొట్టుకొస్తున్నాయి. ఈ క్రమంలో వడోదర జిల్లాలోని విశ్వామిత్ర నది నుంచి భారీగా మొసళ్లు జనావాసాల్లోకి కొట్టుకొచ్చాయి. వడోదర లోని మహారాజా సాయాజీరావు యూనివర్సిటీ క్యాంపస్‌లోని జువాలజీ విభాగానికి సమీపంలో 11 అడుగుల మొసలిని స్థానికులు గుర్తించారు. మొసలిని చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వర్సిటీ వద్దకు చేరుకున్న అధికారులు స్థానికుల సాయంతో మొసలిని సురక్షితంగా బంధించారు. 'గత ఐదు రోజుల్లో దాదాపు 10 మొసళ్ళను రక్షించాం. వాటిలో రెండింటిని ఇప్పటికే నీటిలో విడుదల చేశాం. ఇంకా ఎనిమిది మొసళ్లు మా వద్దే ఉన్నాయి. నదిలో నీటి మట్టం తగ్గిన వెంటనే వాటిని కూడా విడుదల చేస్తాము' అని ఓ అధికారి తెలిపారు. వడోదరలోని అకోటా ప్రాంతంలో కూడా ఓ మొసలి ఇంటి పైకప్పు ఎక్కిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, వడోదరకు 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ నది మొసళ్లకు నిలయంగా చెప్పుకుంటారు. ఇక్కడ దాదాపు 300కుపైగా మొసళ్లు ఉంటాయని అంచనా.



## మీడియాపై దాడి కాంగ్రెస్ పాలనలో నిత్యకృత్యమైంది



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టులను అడ్డుకోవడం, మీడియాపై దాడి చేయడం కాంగ్రెస్ పాలనలో నిత్యకృత్యమైంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇటీవల సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో ఇద్దరు మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటన మరువకముందే.. గురువారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి ఇంటివద్ద మరో మహిళా జర్నలిస్టుకు అవమానం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. ప్రజా పాలన అని ప్రచారం చేసుకుంటూ, మీడియా స్వేచ్చను హరించడం సిగ్గుచేటు. మీడియా పై జరుగుతున్న వరుస దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఏకకాలంలో పోలీసుల ఆకస్మిక దాడులు...

- 27 లీటర్స్ గుడుంబా స్వాధీనం,133 లీటర్ల జాగిరి నెలమట్టం...
- 17 కేసులలో 19 మందిపై కేసులు నమోదు..
- ఎస్పీ అఖిల్ మహాజన్..

**బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల**

జిల్లా వ్యాప్తంగా అక్రమ గుడుంబా తయారి స్థావరాలపై వివిధ ప్రాంతాల్లో ఏక కాలంలో దాడులు నిర్వహించగా పట్టుబడిన 133 లీటర్ల జాగిరి నేలమట్టం చేయడం జరిగిందని,27 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 17 కేసులలో 19 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత నాటుసారా తయారు చేయడమనేది చట్ట వ్యతిరేకమైన చర్య, గుడుంబా తాగడం అనేది ఆరోగ్యానికి చాలా హాని కరం అని, అది తయారు చేసే విధానం నిబంధనలకు పూర్తి విరుద్ధమని అందులో ఆరోగ్యానికి హాని చేసే యూరియా, మురికి నీరు పటిక బెల్లం వాడడం వలన ఆరోగ్యానికి విపరీతమైన హాని చేస్తుందని, తాగే వారి ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని అన్నారు .కొంతమంది ఇవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వం పాలసీకి వ్యతిరేకంగా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో రహస్యంగా ఇండ్ల వద్ద,పంట పొలాల వద్ద,అటవీ ప్రాంతంలలో కలుషిత నాటుసారా తయారు చేస్తూ విచ్చలవిడిగా చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఉన్నారనీ అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .ఇలాంటి చర్యలకు పాల్పడే వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని,త్వరలో వారిని పట్టుకొని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మీ సేవా దరఖాస్తులు గడువులోగా పరిష్కరించాలి

**బలగం టీవీ , సిరిసిల్ల**

మీ సేవా ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు.గురువారం సిరిసిల్ల,తంగళ్లపల్లిలోని తహసీల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్స్, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకుని ఎన్ని రోజులు అయిందని, ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకొని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. రిజిస్ట్రేషన్లు పెండింగ్ లో పెట్టవద్దని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సిరిసిల్ల,తంగళ్లపల్లి తహసీల్దార్లు ఎండీ షరీఫ్ మొహియొద్దీన్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# చీటింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్..

- సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ

**బలగం టీవీ , సిరిసిల్ల**



ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని,వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి చీటింగ్ కి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. గురువారం సీఐ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం పెద్దూరు గ్రామానికి చెందిన తుమ్మ విజయ్ కుమార్,సిరిసిల్ల లోని సాయినగర్‌కు చెందిన బుట్టం పద్మ తల్లిదండ్రుల భూమిలో బోరు వేయుటకు తనకు అధికారులు తెలుసని పద్మ తల్లిదండ్రుల వద్ద డబ్బులు డబ్బులు తీసుకున్నారని అన్నారు. డబ్బులు తీసుకొని పనిచేయకుండా డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే వారిపై ఎస్సీ /ఎస్టీ పెడతానని ,చంపుతానంటూ బెదిరింపులు గురి చేయడంతో తుమ్మ విజయ్ పై పద్మ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందని తెలిపారు. పెద్దూర్ కి చెందిన తుమ్మ విజయ్ ప్రజల అవసరాలు ఆసరాగా చేసుకుని తనకు ప్రభుత్వ అధికారులు తెలుసని వారితో ఏమైనా పనులు ఉంటే చేసి పెడుతా అని నమ్మించి ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు అవుతాయని నమ్మించి డబ్బులు తీసుకుంటున్నాడని అన్నారు. పనిచేయకుండా ఉంటూ తిరిగి డబ్బులు అడిగితే ఎస్సీ/ఎస్టి కేసు పెడతామని ఇంతటితో ఆగకుండా ఇచ్చిన డబ్బులు అడుగుతే చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ బలవంతంగా డబ్బులు తీసుకుంటున్నాడని తెలిపారు. విజయ్‌కి సంబంధించిన బాధితులు సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని తెలిపారు.

# పోలీస్ విధులను ఆటంకపరిచిన ఐదుగురు అరెస్ట్...

- విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు..
- సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి...

**బలగం టీవీ, సిరిసిల్ల**



పోలీస్ విధులకు ఆటంకం కలిగించినా, పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవు అని సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి గురు వారం ఓ ప్రకటన లో తెలిపారు. సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలం అరెపల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం అనుమతి లేకుండా డిజే నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని సమాచారం రాగ పెట్రోలింగ్ వీధిలో ఉన్న ఏ ఎస్ఐ సతీష్ కుమార్ బ్లూ కోల్ట్ సిబ్బందిని తీసుకొని వెళ్లారని అన్నారు. డీజే ఆఫ్ చేయమని చెప్పగా ఆరెపల్లి కి చెందిన బుర్ర సూర్య గౌడ్,బుర్ర స్వామి ,చరణ్ లు, సిరికొండ గ్రామానికి చెందిన నీలం మహిపాల్ యాదవ్, రేపాక కు చెందిన పోతుగంటి సంజయ్ లు కలిసి ఇక్కడి నుండి వెళ్ళిపోము.. మీరు ఏం అన్న చేసుకోండి అంటూ డ్యూటీ లో ఉన్న సిబ్బంది పైకి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని.. డ్యూటీ లో ఉన్న ఏఎస్ఐ మరియు సిబ్బందిని నెట్టివేయడం జరిగిందని అన్నారు.ఇట్టి సంఘటన పై ఏఎస్ఐ సతీష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,సూర్య, స్వామి, చరణ్, మహిపాల్, సంజయ్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని అన్నారు.అంతే కాక నిబంధనలకు విరుద్ధంగా కేశనపల్లి గ్రామానికి చెందిన చిట్యాల హరీష్ డీజే పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించడం వలన హరీష్ పై కేసు నమోదు చేసి డిజే సీజ్ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో డిజే లను అనుమతి లేదు అని, నిబంధనలకు విరుద్ధంగా డీజే నిర్వహిస్తే, డీజే సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# చౌక ధరల దుకాణం డీలర్ పోస్ట్‌లకు దరఖాస్తుల ఆహ్వానం...

**బలగం టీవీ , సిరిసిల్ల :**

సిరిసిల్ల డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో చౌక ధరల దుకాణం డీలర్ల నియామకానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సిరిసిల్ల ఆర్డీవో రమేష్ గురు వారం ఓ ప్రకటన లో తెలిపారు. ఇల్లంతకుంట, గంభీరావుపేట్, ముస్తాబాద్, సిరిసిల్ల, తంగళ్ళపల్లి, వీర్నపల్లి మరియు ఎల్లారెడ్డిపేట మండలాలలో లోని పలు రేషన్ దుకాణం లకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. అర్హతలు గల అభ్యర్థులు 29.08.2024 నుండి 04.09.2024 పని దినములలో ఉ. 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు పోర్ట్ సైజ్ ఫోటోలను అతికించి సంబంధిత తహశీల్దార్ సంతకముతో ధ్రువీకరించి, దరఖాస్తు ఫారం వెంబడి నివాసం, కులము,పుట్టిన తేది, విద్యార్హత ధృవపత్రములతో ఆర్జీలను వ్యక్తిగతముగా సంబంధిత మండల తహశీల్దార్ కార్యాలయములో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

### సెప్టెంబర్ 17 నుంచి ప్రజా పాలన అయితే

# ఇన్ని రోజులు చేసింది ఏ పాలన...




- బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ కుమార్

**బలగం టీవీ , సిరిసిల్ల**

ప్రజా పాలన అంటూ అధికారం లోకి వచ్చిన,కాంగ్రెస్ పార్టీ మళ్ళీ కొత్తగా సెప్టెంబర్ 17 నుండి ప్రజా పాలన అంటే ఇన్ని నెలలుగా చేసింది ఏ పాలన అని బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ కుమార్ ప్రశ్నించారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మనోజ్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి 10 రోజులలో చేసేది ప్రజా పాలన,మిగతా రోజుల్లో చేసేది రాక్షస పాలన అని ఎద్దేవా చేశారు. ఆ 10 రోజులు ప్రజా పాలన చేసి మిగతా 355 రోజులు తెలంగాణ ప్రజల సమస్యలు గాలికి వదిలేస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల నెరవేర్చడం లేదు అని, ఇచ్చిన హామీలు నుండి ప్రజల దృష్టి ని మరల్చడానికే హైడ్రా పేరు తో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకానికి తెర లేపిందని అన్నారు.చేసింది.ప్రజలు ఒక వైపు విష జ్వరాలతో అవస్థలు పడుతున్నారు అని,గవర్నమెంట్ హాస్పిటల్ లలో అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో కల్పించిన సదుపాయాలు ఇప్పుడు కనిపించడం లేదని అన్నారు.

అన్ని దేవుళ్ళ మీద ఒట్లు వేసి రుణ మాఫీ చేస్తా అని చెప్పి, ఇప్పుడు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతు ల కడుపు కాంగ్రెస్ ప్రభుత్వం కొట్టిందని అన్నారు. ఎమ్మెల్యేలను లను చేర్చుకోవడం పై ఉన్న శ్రద్ధ, ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంకు లేదు అని అన్నారు. బతుకమ్మ చీరల విషయం లో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోక పోవడం వల్లే, నేతన్న ల పరిస్థితి దయనీయం గా మారింది అని అన్నారు.సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ ఉన్నందున రాజకీయ కక్ష తోనే నీ నేతన్నులకు ఆర్డర్లు ఇవ్వడం లేదు అని అన్నారు.బండి సంజయ్ కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి గా ఉండి, కార్పొరేటర్ లాగా మాట్లాడుతున్నారు అని అన్నారు. కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం,రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా గత 10 సవంత్సరాల అభివృద్ధి ని నాశనం చేసేందుకే కంకణం కట్టుకున్నాయని అన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



- డీఆర్డీఓ శేషాద్రి..
- మహిళలకు కోళ్ల పంపిణీ

**బలగం టీవీ , సిరిసిల్ల :**

మహిళలు కోళ్లను జాగ్రత్తగా పెంచి ఆర్థికంగా వృద్ధి చెందాలని డీఆర్డీఓ శేషాద్రి అన్నారు. గురువారం ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం కింద ముస్తాబాద్, కోనరావుపేట, తంగళ్లపల్లి, వేములవాడ రూరల్, బోయినపల్లి, గంభీరావుపేట, చందుర్తి మండలాల్లో 5500 సోనాలి బ్రీడ్ కోళ్లను మహిళలకు డీఆర్డీఓ శేషాద్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం కింద ఆయా మండలాల్లో 80 మంది మహిళల ఆర్థిక స్వావలంబనలో భాగంగా వారు పెంచుకునే స్థలాన్ని పరిగణనలోకి తీసుకుని ఒక్కొకరికి 35 నుంచి 50 కోళ్లు పంపిణీ చేశామని అన్నారు.మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డీఆర్డీఓ శ్రీనివాస్, డీపీఎంలు పద్మయ్య, సుధారాణి, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ వాటాదారులకు బోనస్ షేర్లు.

**బలగం టీవీ , ముంబై**




ముకేశ్ అంబానీ సారధ్యంలోని రిలయన్స్ తన వాటాదారులకు బోనస్ షేర్లు ఇవ్వనున్నది. 1:1 నిష్పత్తిలో వాటాదారులకు బోనస్ షేర్లు ఇస్తామని గురువారం జరిగిన 47వ రిలయన్స్ వార్షిక వాటాదారుల సమావేశంలో వెల్లడించారు. అంతకుముందు వచ్చేనెల ఐదో తేదీన డైరెక్టర్ల బోర్డు సమావేశం జరుగుతుందని, అందులో 1:1 నిష్పత్తిలో వాటాదారులకు బోనస్ షేర్లు ఇచ్చే అంశంపై నిర్ణయం తీసుకుంటుందని స్టాక్ ఎక్స్చేంజీలకు ఇచ్చిన సమాచారంలో తెలిపింది. ఇంతకుముందు 2017లో తన వాటాదారులకు చివరిసారిగా బోనస్ షేర్లు జారీ చేసింది. ప్రస్తుతం ప్రపంచంలోని టాప్-50 కంపెనీల్లో ఒకటిగా రిలయన్స్ ఉందని ముకేశ్ అంబానీ ఏజీఎం భేటీలో వెల్లడించారు. సమీప భవిష్యత్‌లో టాప్-30 గ్లోబల్ కంపెనీల సరసన చేరడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇక రిలయన్స్ రిటైల్, టెలికం డివిజన్ల లిస్టింగ్ విషయమై సంస్థ యాజమాన్యం ఎటువంటి ప్రకటన చేయలేదు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**బలగం టీవీ , తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు నేరళ్ళ నర్సింగం గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. లింగం దేవయ్య కు 24000 రూపాయలు,బత్తిని రాజేష్ కు రూ35000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ను ఇచ్చారు. నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని తంగళ్ళపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నేరళ్ళ నరసంగం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి,పెద్దూరి తిరుపతి, సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క రాజశేఖర్,సత్యనారాయణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు.. ప్రతాప రెడ్డి, సుద్దాల కరుణాకర్,మోర లక్ష్మీరాజం,చెన్నమనేని ప్రశాంత్,ఎండీ హమీద్, పయ్యావుల విజయ్,లింగం ప్రవీణ్ తదితరులు ఉన్నారు..

# శ్రీశైలం ప్రాజెక్టు 10గేట్లు ఎత్తివేత



**బలగం టీవీ , హైదరాబాద్**

శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ల నుంచి 286,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండడంతో గురువారం పది గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్ కు నీటిని వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టుకు ఎగువ నారాయణపూర్ నుంచి 294,000 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 39 గేట్లను ఎత్తి జూరాల అధికారులు దిగువకు నీటిని వదులుతున్నారు. దీంతోపాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 20,000 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి జూరాల నుంచి 2,86,000 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయంలో 885 అడుగులకు గాను ప్రస్తుతం ప్రాజెక్టులో 884.80 అడుగులలో నీరు నిల్వ ఉంది. టీఎంసీలలో 215 టీఎంసీలకు గాను ప్రస్తుతం 214.3637 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది.

పూర్తిస్థాయిలో ప్రాజెక్టు నిండడంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా తలపిస్తుంది. ఎగువ కర్ణాటక మహారాష్ట్రలలో వర్షాలు కురుస్తుండడంతో మరో వారం రోజులపాటు శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగే అవకాశాలు ఉన్నాయి. 10 గేట్లు ఎత్తడం ద్వారా దిగువ నాగార్జునసాగర్ కు 2లక్షల 79 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. అదేవిధంగా ఏపీ తెలంగాణ జల విద్యుత్ కేంద్రాల ద్వారా మరో 67,000 క్యూ సెక్కులు నాగార్జునసాగర్ వైపుకు వదులుతున్నారు. రెండు రోజులుగా ఎవరిని చూస్తున్న వరద ఆధారంగా క్రమక్రమంగా గేట్లను ఎత్తుతూ శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. రెండవ పర్యాయం గేట్లను తెరవడంతో శ్రీశైలం ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి పెరిగింది.

# స్వర్ణ గిరి ఆలయాన్ని సందర్శించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**బలగం టీవీ , భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామిని గురువారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, కలెక్టర్ హనుమంతు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని గవర్నర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.






## గుజరాత్ వరదల్లో చిక్కుకున్న భారత క్రికెటర్

- రక్షించిన ఎన్డీఆర్ఎఫ్ దళాలు

**బలగం టీవీ, వడోదర**

గుజరాత్‌ను భారీ వర్షాలతో అనేక ప్రాంతాలు వరదల్లో చిక్కుకుపోయాయి. ముఖ్యంగా వడోదరలో వర్షం కాస్త తెరిపిచ్చినప్పటికీ అక్కడి విశ్వామిత్ర నది పొంగి పొర్లుతుండటం వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నది పక్కనే ఉన్న చాలా ఇళ్లు నీట మునిగాయి. అలా ఈ వరదల్లో చాలా కుటుంబాలు చిక్కుకున్నాయి. వారిలో భారత మహిళా క్రికెటర్ స్పిన్నర్ రాధా యాదవ్ కుటుంబం కూడా ఉంది. దీంతో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలు మిగితా వారితో పాటు రాధా యాదవ్ కుటుంబాన్ని రక్షించాయి. సురక్షితమైన ప్రాంతానికి తరలించాయి.

ఈ విషయాన్ని రాధా యాదవ్ స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలిపింది. అక్కడి దృశ్యాలను షేర్ చేసింది. "వడోదరలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. మేమంతా అందులోనే చిక్కుకుపోయాం. విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్న మా కుటుంబాన్ని రక్షించిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని రాధా యాదవ్ తన పోస్టులో పేర్కొన్నారు.


## ‘35’ నుంచి నీలి మేఘములలో పాట..

**బలగం టీవీ, హైదరాబాద్**




నివేత థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్ ‘35- చిన్న కథ కాదు’. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్, డైరెక్టర్. తాజాగా మేకర్స్ ‘నీలి మేఘములలో’ సాంగ్ రిలీజ్ చేశారు. లీడ్ పెయిర్ జర్నీని బ్యూటీఫుల్‌గా చూపించిన ఈ పాటని వివేక్ సాగర్ లవ్లీగా కంపోజ్ చేశారు. భరద్వాజ్ గాలి రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వున్నాయి. సింగర్ పృథ్వీ హరీష్ సోల్‌ఫుల్‌గా పాడిన ఈ పాట చాలా మధురంగా వుంది. ‘35- చిన్న కథ కాదు‘ సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

## సైమన్‌గా నాగార్జున





- **రజనీకాంత్ ‘కూలీ’ నుంచి కింగ్ ఫస్ట్ లుక్ విడుదల**

**బలగం టీవీ, హైదరాబాద్**

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా రజనీకాంత్ కూలీ సినిమా నుంచి నాగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. తమిళ అగ్ర దర్శకుడు లోకేష్ కనగరాజ్ సూపర్ స్టార్ రజనీకాంత్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'కూలీ'. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా. అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ మూవీలో అక్కినేని నాగార్జున ఒక కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ వార్తలను నిజం చేస్తూ కూలీ నుంచి నాగార్జున ఫస్ట్ లుక్ విడుదల చేశారు.నాగార్జున బర్త్‌డే సందర్భంగా.. విషెస్ తెలుపుతూ.. నాగార్జున లుక్‌ను వదిలారు. ఇక ఈ మూవీలో నాగార్జున సైమన్ అనే పాత్రలో కనిపించనున్నట్లు అనౌన్స్ చేశారు.

# ఘనంగా పారాలింపిక్స్ ఆరంభ వేడుకలు




**బలగం టీవీ, పారిస్**

ఆకట్టుకునే కళా ప్రదర్శనలు.. అబ్బురపరిచే కళాకారుల విన్యాసాలతో పారిస్ పారాలింపిక్స్ ఘనంగా మొదలయ్యాయి. ఈ కార్యక్రమం స్టేడియంలో కాకుండా బయటే జరిగింది. ఒలింపిక్స్ ప్రారంభోత్సవాన్ని సెన్ నదిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పారాలింపిక్స్ వేడుకల్లో భాగంగా అథ్లెట్ల పరేడ్‌ను ఛాంప్స్ ఎలీసీస్ నుంచి ప్లేస్ డి లా కాంకార్డ్ వరకూ నిర్వహించారు. ఫ్రెంచ్ అక్షరమాల ప్రకారం మొదట అఫ్గానిస్థాన్ బృందం పరేడ్‌లో పాల్గొనగా.. తర్వాత దక్షిణాఫ్రికా జట్టు వచ్చింది. మిగతా జట్లు వీరిని అనుసరించాయి. టోక్యో పారాలింపిక్స్‌లో స్వర్ణ పతక విజేత సుమిత్ ఆంటిల్ (జావెలిన్ త్రో), ఆసియా పారా క్రీడల్లో రజత పతక విజేత భాగ్యశ్రీ జాదవ్ (షాట్‌పుట్) భారత పతాకధారులుగా వ్యవహరించారు. ఆరంభ వేడుకల్లో భాగంగా జరిగిన ప్రదర్శనల్లో దివ్యాంగ క్రీడాకారులే కాక పలువురు దివ్యాంగ కళాకారులూ తమ ప్రతిభను చాటారు. ఆరంభోత్సవం సందర్భంగా గ్యాలరీలన్నీ జనంతో నిండిపోగా.. నేల మీదే కాక గాల్లోనూ సాగిన అనేక విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు థామస్ బాక్‌తో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్ పాల్గొన్నారు. 11 రోజుల పాటు జరిగే పారిస్ పారాలింపిక్స్‌లో 22 క్రీడల్లో 4 వేల మందికి పైగా పారా అథ్లెట్లు తలపడుతున్నారు.సెప్టెంబరు 8న ముగింపు వేడుకలు జరుగుతాయి. ఇప్పటికే ఈ పారాలింపిక్స్ కోసం 20 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడవడం విశేషం.ఈ క్రీడల్లో భారత్ నుంచి 84 మంది అథ్లెట్లు బరిలో దిగుతున్నారు.




## ‘కుబేర’ నుంచి నాగ్ లుక్ రిలీజ్

**బలగం టీవీ, హైదరాబాద్**




తమిళ నటుడు ధనుష్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం ‘కుబేర’. ఆనంద్, గోదావరి, హ్యాపీడేస్, ఫిదా, లవ్‌స్టోరీ వంటి బ్లాక్ బస్టర్‌లు అందుకున్న శేఖర్ కమ్ముల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాలో టాలీవుడ్ అగ్ర నటుడు అక్కినేని నాగార్జున ప్రత్యేకపాత్ర పోషిస్తున్నారు. అయితే శుక్రవారం నాగార్జున పుట్టినరోజు సందర్భంగా కుబేరా టీం విషెస్ తెలుపుతూ.. ఆ మూవీ నుంచి నాగార్జున కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో హ్యాపీ బర్త్‌డే కింగ్ అంటూ చిత్రబృందం రాసుకోచ్చింది. ఈ పోస్టర్ చూస్తే.. కింగ్ ఎవరికో హైఫై ఇస్తున్నట్లుగా పోస్టర్ ఉంది. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు కలిసి నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరా: నికేత్ బొమ్మి, నిర్మాతలు: సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు.




## శ్రీ విష్ణు స్వాగ్’ టీజర్ విడుదల

**బలగం టీవీ, హైదరాబాద్**

‘సామజవరగమన’, ‘ఓం భీం బుష్’ సినిమాలతో సూపర్ హిట్‌లు అందుకున్న హీరో శ్రీ విష్ణు మరో కామెడీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం స్వాగ్. ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇక ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేమ్ రీతూ వర్మ కథానాయికగా నటిస్తుం డగా.. మలయాళ సీనియర్ నటి మీరా జాస్మిన్ కీలక పాత్రల్లో నటిస్తుంది. ఇప్పటికే స్వాగ్ గ్లింప్స్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను పంచుకుంది.

శ్రీ విష్ణు నాలుగు పాత్రల్లో అలరించబోతుండగా.. రీతూ వర్మ కూడా డ్యూయల్ రోల్‌లో నటిస్తున్నట్టు టీజర్ చూస్తే తెలుస్తున్నది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రానుం డగా.. దక్ష నగార్కర్, శరణ్య ప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోప రాజు రమణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అంది స్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టి.జి.విశ్వ ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.